క్లుప్తంగా

వైభవంగా యణ్ణేరంగస్వామి రథోత్సవం



రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: మండలంలోని యర్రగుంటలో మహిమాన్వితుడు యణ్ణేరంగస్వామి రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ పరిసర ప్రాంతం భక్తులతో కిక్కిరిసింది. యర్రగుంటలో రెండ్రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు రథోత్సవంతో ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తొలుత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం రథోత్సవంలో పాల్గొన్నారు. సాయంకాలం 6 గంటలకు రథోత్సవం ముగిసింది. రథోత్సవం తిలకించేందుకు రాయదుర్గం, బొమ్మనహాళ్, బెలుగుప్ప, డి.హిరేహాళ్ తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, సర్పంచు వన్నూరమ్మ, మాజీ వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ వెంకటరెడ్డి, కెంగుట రామిరెడ్డి, బండి బసవరాజులు కె.ఈరన్న, అశోక్, కె.నాగరాజు, వన్నూరుస్వామి, సోమశేఖర్‌రెడ్డి, కేజీ ఎర్రిస్వామి, కె.హనుమంతరాయుడు, కురుబ మల్లిఖార్జున పాల్గొన్నారు.

కనుల పండువగా పల్లకీ ఉత్సవం



వజ్రకరూరులోని షిర్డీ సాయిని అలంకరించిన దృశ్యం

వజ్రకరూరు: స్థానిక షిర్డీసాయి ఆలయంలో గురువారం సాయంత్రం పల్లకీ ఉత్సవం కనులపండువగా సాగింది. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలతోపాటు, అభిషేకాలు నిర్వహించారు. మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, హారతులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు.

వైభవంగా ఆంజనేయస్వామి జలధి



అన్నదానం చేస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి

రాయదుర్గం (డి హీరేహాళ్): డీహీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లిలో శ్రీరామనవమి వేడుకల్లో రెండో రోజు ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని గురువారం జలధికి తీసుకెళ్లారు. మెట్టు విశ్వనాథ్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ బండి రామకృష్ణారెడ్డి, నాయకులు బండి భీమరెడ్డి, పక్కీరెడ్డి, రామాంజనేయులు, మర్తల తిప్పేస్వామి, ఆర్.రమేష్, ముక్కల సుధాకర, కే నవీన్, రుపేష్, కే రాము పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథ స్వామి రథోత్సవం



వేపులపర్తిలో రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తిలో వెలసిన అతిపురాతన లక్ష్మీ రంగనాథ స్వామి రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఉంచి, ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

వలంటీరు సస్పెన్షన్

అనంతపురం అర్బన్: ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై చర్యల్లో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ డి.హిరేహాళ్ మండలం హిర్దేహాళ్ వలంటీరు ఎం.మనోహర్‌ను గురువారం సస్పెండ్ చేశారు.

పేదల కళ్లల్లో ఆనందమే జగన్ లక్ష్యం

• ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి



ప్రచారం చేస్తున్న ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: ప్రజల కళ్లలో ఆనందం చూడడమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని చీలకగురికి, పెద్ద కొట్టాలపల్లి గ్రామాల్లో ఇంటింటికీ విశ్వన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా చీకలగురికిలో విశ్వేశ్వరరెడ్డికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీటీసీ కొత్తపల్లి సురేఖ, నాయకులు కజ్జే మరిస్వామి, కొత్తపల్లి మహేశ్, మహానంది, కొత్తపల్లి శ్రీనివాసులు, బాలాజీ, వంశీ, హనుమంతు, పంపాపతిస్వామి, పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. అనంతరం బహిరంగ సభలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు.

పెద్ద కొట్టాలపల్లిలో....

పెద్ద కొట్టాలపల్లిలో విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారంకు సర్పంచు మోదపల్లి రామాంజనేయులు, వైస్ ఎంపీపీ సునీతారాణి, లక్ష్మీనారాయణ, లోకేశ్, మహాలింగ, తదితర నాయకులు ఆధ్వర్యంలో బహ్మరథం పట్టారు. పెద్ద కొట్టాలపల్లిలో టీడీపీ అధికారంలో ఉన్నా చేయని అభివృద్ధి.. పెద్ద కొట్టాలపల్లి చేసి తాము చేసి చూపించామన్నారు. పార్టీలు, కులమతాలకతీతంగా పెద్ద కొట్టాలపల్లి గ్రామానికే రూ.18 కోట్లు ప్రజల వ్యక్తిగత ఖాతాలోకి జమ చేశామన్నారు. జగన్ మళ్లీ సీఎం అయితే పెద్ద కొట్టాలపల్లి, చీకలగురికి గ్రామాల మీదుగా వెళ్లిన హంద్రీనీవా పిల్ల కాలువ పనులు పూర్తి చేస్తామన్నారు. గత నెలలో ఉరవకొండ పర్యటనలో సీఎం హంద్రీనీవా పిల్ల కాలువ పనులు పూర్తి చేయడానికి రూ.90 కోట్లు కేటాయించారన్నారు. హంద్రీనీవా కింద భూములు కోల్పోయి రైతాంగానికి ఆర్థిక సహాయం అందించడానికి కూడా రూ.75 కోట్లు ఇస్తామని, మాటిచ్చారని గుర్తు చేశారు.

కేశవ్‌కు ఓట్లేస్తే..బూడిదలో పోసిన పన్నీరే..

కేశవ్‌కు ఓటేస్తే బూడిదలో వేసిన పన్నీరే అని విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. పూటకో మాట మాట్లాడి, పూటకో వేషం వేసే టీడీపీ నాయకులకు ఓటు వేసే అర్హత లేదన్నారు. ఉరవకొండను మరింత అభివృద్ధి చేయడానికి నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపుతానని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో రెండు సార్లు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న, నాయకులు జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసన్న, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, సర్పంచు రామాంజినరెడ్డి, ఆదిమల్ల, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, దేశాయ్ సిద్దార్థ, ఉలిగన్న, నాగరాజు,యువరాజు,గాజుల చిన్న వెంకటేశులు, మనోవిశ్వాస్‌రెడ్డి, భీంరావు, కేశన్న ఎంపీటీసీ తిమ్మారాజు, హేమంత్, ఉమాశంకర్, హంపయ్య, రఘురాం, మడకశిర, సురేష్ యాదవ్, మేకల రామాంజనేయులు, మర్రిస్వామి, కజ్జే సుధాకర్, ఎతీప్, బారిక హనుమంతు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఎంపీపీ కరణం పుష్పావతి ఆధ్వర్యంలో గురువారం ప్రచారం చేశారు. సర్పంచు సుశీల,ఎంపీటీసీ ఓబుళేసు,తదితర నాయకులు ఇంటింటా తిరిగి ఓట్లడిగారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భీంరెడ్డి, ధనుంజయరెడ్డి సునీల్‌రెడ్డి, జయరాముడు, ఎర్రెన్న, హంపయ్య, ప్రతాప్‌రెడ్డి, లాలెప్ప, మనోహర్, ఉమాశంకర్, మహేశ్వరి, జ్యోతి, గోపాల్, భీముడు, గీత, పుష్పావతి, మధులత, సురేష్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ ప్రసాదు, శివప్ప,తదితరులు పాల్గొన్నారు.

నేడు విశ్వేశ్వరరెడ్డి ఇంటింటా ప్రచారం

ఉరవకొండ: స్థానిక ఒకటో వార్డు బెస్తవీధి, పాత మార్కెట్, అయ్యర్ వీధి, ఉల్లిగడ్డవీధి, కామన్న కట్ట ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం ఇంటింటా ప్రచారం చేయనున్నారు. ఉదయం 7 గంటలకు జెండా కట్ట నుంచి ఇంటింటికీ విశ్వన్న కార్యక్రమం ఉంటుందని పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు ఇంటింటికీ మన విశ్వన్న

వజ్రకరూరు: మండలంలోని పీసీ.కొత్తకోట, పీసీ చిన్నప్యాపిలి, పీసీ పెద్దప్యాపిలి, పీసీ ప్యాపిలి తండా, రాగులపాడు తదితర గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమం ఉంటుందని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, సుంకమ్మ, జ్యోతిబాయి, శ్రీనివాస్ రెడ్డి, డిష్ సురేష్ తదితరులు తెలిపారు.

వలంటీర్ల రాజీనామా

కూడేరు: మండలంలోని ఇప్పేరు, మరుట్ల పంచాయతీలకు చెందిన వలంటీర్లు 8 మంది గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషాని కలిసి అందజేశారు. తర్వాత వారు విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ రథసారథి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న లక్ష్యంతోనే రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్ల సచివాలయ పరిధిలోని వలంటీర్లు 13 మంది, చాపిరి – 8 మంది, మానిరేవు – 1, దురదకుంట– 11 మంది, తిమ్మసముద్రం సచివాలయానికి చెందిన ఇద్దరు శుక్రవారం రాజీనామా చేశారు.

కంబదూరు: కంబదూరు సచివాలయం 1,2 పరిధిలోని 15 మంది వలంటీర్లు గురువారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్రకు అందజేశారు.

శెట్టూరు: మండలంలోని చెర్లోపల్లి, మాకోడికి, అయ్యగార్లపల్లి గ్రామాల చెందిన మొత్తం 24 మంది గ్రామ వలంటీర్లు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహమూర్తికి గురువారం రాజీనామా పత్రాలు అందించారు.

నేడు విజయ సంకల్ప యాత్ర

బెలుగుప్ప: మండలంలోని రమనేపల్లి, బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విజయ సంకల్పయాత్ర నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, జెడ్పీటీసీ సభ్యురాలు మమత ఓ ప్రకటనలో తెలిపారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

• రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య



రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కోరారు. మండలంలోని గోళ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి పాల్గొన్నారు. పాతచేరువు గ్రామంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. గోళ్లలో వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం మండలంలోని పాతచెరువు, గోళ్ల, శీబాయి, ఓబుళాపురం, మానిరేవు, నుసికొట్టాల, కదరంపల్లి, బాల వెంకటాపురం, పింజిరి కోట్టలా, కడదరకుంట, మంగళకుంట తిమ్మసముద్రం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు.

టీడీపీ హయాంలో చేసిందేమీలేదు..

ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, బోయ గిరిజమ్మ, ఉమామహేశ్వరనాయుడు మాట్లాడారు. టీడీపీ హయాంలో నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలూ జరగలేదన్నారు. ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే ప్రజలకు కనిపించే నాయకులు వాళ్లని, టీడీపీలో కేవలం డబ్బు ఉన్నోళ్లకే పార్టీ టికెట్ ఇస్తారని, టికెట్ కొనుగోలు చేసిన వారిని ప్రజలు నమ్మరని, అలాంటి వారిని నమ్మి మోసపోకండి అని తెలియజేశారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాల వారికీ లబ్ధి చేకూరిందన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో రెండుసార్లు బటన్ నొక్కి.. ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్యకు, మరొకటి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారు తమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తిమ్మరాజమ్మ, వైస్ చైర్మన్ ఫణీ, మండల కన్వీనర్ సర్వోత్తం, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, కౌన్సిలర్ సురేష్, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, చాపిరి సర్పంచ్ హనుమంత్, మానిరేవు సర్పంచ్ జోగిరెడ్డి, ఎంపీటీలు సురేష్, ఓబయ్య, పార్టీ సీనియర్ నాయకులు గోళ్ల సూరి, దొణస్వామి, నారాయణపురం వెంకటేశులు, రేవన్న, కిరిటీ, మల్లి పాల్గొన్నారు.

నేడు తలారి రంగయ్య ఎన్నికల ప్రచారం

బ్రహ్మసముద్రం: కుర్లగుండ , తీటకల్లు, యనకల్లు, కొత్తిండ్లు, రాయలప్పదొడ్డి, ముద్దలాపురం, కన్నేపల్లి, గుడిపల్లి, బుడిమేపల్లి, అజ్జయ్యదొడ్డిలో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య శుక్రవారం ప్రచారం చేయనున్నారు.

ఊరూరా విస్తృత ప్రచారం





కంబదూరులో ప్రచారం చేస్తున్న తలారి కృష్ణ, గోవిందవాడలో ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ

శెట్టూరు: మండలంలో శెట్టూరు, అడవిగొల్లపల్లి గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు గురువారం ప్రచారం చేశారు. నాయకులు శివన్న యాదవ్, సోమనాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, వీరాంజనేయులు, రామాంజనేయులు, లింగప్ప, లింగమయ్య, గోపాల్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, మల్లికార్జున, చెవుల కిష్టప్ప పాల్గొన్నారు.

బెలుగుప్ప: మండలంలోని విరుపాపల్లి గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న ప్రచారం చేశారు.పార్టీ రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, సర్పంచ్ ఉమాపతి, వైస్ సర్పంచ్ నగేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు రాధాకృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి, గోవిందరెడ్డి, కేశవరెడ్డి, వంశీ, వెంకటేశులు, తిమ్మరాజు, వేణుగోపాల్, మల్లికార్జున, పెద్ద మారెప్ప, లింగప్ప, చౌడప్ప, కృష్ణా, శీనప్ప, రాజేష్ పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని బెస్తరపల్లి పంచాయితీలో సర్పంచ్ హనుమంతరాయుడు, ఎంపీటీసీ ఓనాథ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాము, బాబు, నాగరాజు, హనుమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి కేరాఫ్ జగనన్న

బొమ్మనహాళ్: సంక్షేమానికి కేరాఫ్ జగనన్న..కరువుకు కేరాఫ్ చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ తెలిపారు. గురువారం సాయంత్రం మండలంలోని గోవిందవాడలో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓట్లేసి తన భర్త మెట్టు గోవిందరెడ్డిని ఎమ్మెల్యేగా, శంకరనారాయణను ఎంపీగా గెలిపించాలని కోరారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి, సర్పంచ్ నాగమణి, నాయకులు లోకేష్, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, కందేపల్లి రమేష్, సురేష్‌స్వామి, వన్నూరుస్వామి, చిదానంద, జేబీ మల్లికార్జున, అనీల్ రెడ్డి, తిప్పేస్వామి, రామాంజి, సుధాకర్ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని కేపీ దొడ్డి, అడిగుప్ప, భూతయ్యనగర్, సిరిగెదొడ్డి గ్రామాల్లో మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జయమ్మ, రామకృష్ణారెడ్డి, వన్నప్ప, రమేష్, ఉమేష్‌రెడ్డి, అనిల్ నాయకులు, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఆర్టీ లక్ష్మీ కాంతారెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి, బీటీపీ గోవిందు, రమేష్, రమేష్, తిప్పేస్వామి, రామకృష్ణ, చంద్ర, రాకేష్, రాజేష్, శెట్టప్ప, ఎర్రిస్వామి, మల్లెప్ప, పల్లెప్ప, వీరేష్, రాజన్న, తిమ్మారెడ్డి, గోపాల్, బన్ని, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రంగయ్య సోదరుడు తలారి కృష్ణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని 3,4 వార్డులలో ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద,సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ,రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, సీనియర్ నాయకుడు తిమ్మరాయుడు, డాక్టర్ బొమ్మయ్య, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేష్, సోమశేఖర్, ఆలయ ధర్మకర్త మల్లురి వెంకటేశులు, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు వెంకటప్ప, విల్సన్, క్రాంతి, మైనార్టీ నాయకులు మాబూసాబ్, ఫయాజ్, దాదు, రిజ్వాన్, వార్డు మెంబరు రాజు, రమేష్, బాగేపల్లి చంద్ర, బేల్దారి హనుమంతరాయుడు, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, వడ్డే కుమార్, గువ్వల నరసింహులు, వడ్డే ప్రసాద్,అండేపల్లి రమేష్, బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు







పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, కూడేరు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రణయ్‌రెడ్డి, ఎరడికెర గ్రామస్తులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న రంగయ్య

రాయదుర్గం: డీహీరేహాళ్ మండలంలోని హొసగుడ్డంలో టీడీపీ ఖాళీ అవుతోంది. ఐదు రోజుల క్రితం ఆ గ్రామంలోనే 100 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. తాజాగా గురువారం సామాజికంగా బలమైన 25 కుటుంబాలు సైకిల్ దిగి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన టీడీపీ నాయకులు కే గాదిలింగప్ప, కే పంపాపతి, చిన్న నాగిరెడ్డి, చిక్కమ్మగారి బసప్ప, సక్రప్ప, కరెన్న గారి హనుమంతరెడ్డి, కరి హనుమంతప్ప, దొడ్డ బసప్ప గారి బసన్న, బసక్కగారి హనుమంత, బీ శ్రీనివాసులు, బీ నాగరాజు, బీ గురులింగప్ప, శక్రప్ప, గౌరేష్, వన్నూరప్ప, కరెన్నగారి సక్రప్ప, ఎం.బాషా, తిక్క బసప్పగారి హిరాళప్ప, బీ రామిరెడ్డి, కే బసవరాజు, కే జంభన్న, బచ్చలప్పగారి జంభన్న, గంగాధరతో పాటు వారి అనుచరులకు మెట్టు కండువా వేసి ఆహ్వానించారు. సందర్భంగా మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ బోజరాజ్‌నాయక్, బీసీ సంఘం మండల అధ్యక్షులు పులకూర్తి చంద్ర, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, హనుమంతరెడ్డి, మురడి మురళీమోహన్‌రెడ్డి, తొండె వెంకటేశులు తో పాటు స్థానిక హొసగుడ్డం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక

కూడేరు: అనంతపురంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్‌కుమార్ రెడ్డి సమక్షంలో కూడేరుకు చెందిన యడమల వెంకటరాముడు గురువారం పార్టీలోకి చేశారు. ప్రణయ్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించాడు. పార్టీ యువ నాయకులు బోయ శివ, బోయ మహేష్ పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

బ్రహ్మసముద్రం : మండలంలోని ఎరడికెరకు చెందిన 30 కుటుంబాలు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కండువాలు వేసి, ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎరడికెరకు చెందిన బండి వన్నూరప్ప , కొత్తింటి నరసింహప్ప, గెయన్న, తిమ్మప్ప, సురేష్ , ఈరన్న, కేపీ కెంచప్ప, కొత్తింటి తిప్పేస్వామి , కొత్తింటి మల్లికార్జున, పాలవెంకటాపురం కెంచప్ప, కృష్ణమూర్తి, తిప్పేస్వామి, చిత్తయ్య , మంజునాథ, నాగరాజు, సన్నపయ్య, రాందాస్, జయన్న, కొత్తింటి మత్తయ్య, కొత్తింటి శివానంద తదితరులు ఉన్నారు. వైఎస్సార్ సీపీ నేతలు ఉమామహేశ్వరనాయుడు, బోయ తిప్పేస్వామి పాల్గొన్నారు.



తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన తిపయ్యదొడ్డి గ్రామస్తులు

బ్రహ్మసముద్రం : మండలంలోని తిప్పయ్యదొడ్డికి చెందిన దాదాపు 30 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, నాయకులు బోయ తిప్పేస్వామి, ఉమామహేశ్వర నాయుడు సమక్షంలో గురువారం రాత్రి చేరాయి. టీడీపీ వార్డు మెంబర్ నరసింహులు, అచ్చప్ప, రామచిత్త, బాల ప్రకాష్, బాలయ్య, పెద్ద కెంచయ్య, ఈశ్వర, బాలయ్య, కెంచయ్య, శివారెడ్డి, మాలింగ, మూగప్ప, కిష్టప్ప, గురుస్వామి, కెంచప్ప, విరుపాక్షి పెద్ద కెంచప్ప, బాలయ్య తదితరులు ఉన్నారు. మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, జిన్నా మల్లి కార్జున, గొంచిగారి రాజన్న , శివలింగ, వార్డు మెంబర్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

కేశవ్‌ను అనర్హుడిగా ప్రకటించాలి

• వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ



మాట్లాడుతున్న బెస్త రమణ

ఉరవకొండ: టీడీపీ అభ్యర్థి కేశవ్ ఓటమి భయంతో ఓటర్లను ప్రలోభపెడుతూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాడని, అతన్ని అనర్హుడిగా ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఉప సర్పంచ్ వన్నప్ప, పార్టీ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, ఐటీవింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు సత్యంరెడ్డితో కలిసి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్ వారి బూత్ కన్వీనర్లు కొందరు బయట వ్యక్తులతో ఇంటింటికి వెళ్లి వారి ఫోన్‌పే నంబర్లు సేకరించే కార్యక్రమం చేపట్టారన్నారు. రెండు వారాల క్రితం ఉరవకొండలో టీడీపీ బూత్ కన్వీనర్ సంతోష్‌ను ఓటర్లను ప్రలోభపెడుతుండగా పట్టుకొని పోలీసులకు అప్పగించినా, అతనిపై చర్యలు తీసుకోలేదన్నారు. తిరిగి ఈనెల 17న లక్ష్మీనృసింహ కాలనీలో ఇంటింటికి వెళ్లి బూత్ కన్వీనర్ సంతోష్, మరో యువకుడు ఫోన్‌పే నెంబర్లు సేకరిస్తుండగా వైఎస్సార్‌సీపీ నాయకులు పోలీసు స్టేషన్‌లో అప్పగించారన్నారు. వీరికి మద్దతుగా మండల టీడీపీ నాయకులు స్టేషన్ వద్దకు చేరుకొని పోలీసులను సైతం బెదిరించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్‌పై త్వరలోనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

భద్రత మధ్య నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

ఉరవకొండ: ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌ను జాయింట్ కలెక్టర్, ఆర్ఓ కేతన్‌గార్గ్ విడుదల చేశారు. గురువారం నామినేషన్ల తొలిరోజు కేవలం ఒకే ఒక్క సెట్ నామినేషన్ దాఖలయ్యింది. ఉదయం 11 గంటల నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నామినేషన్లను స్వీకరించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తరపున ఆయన సతీమణి హేమలత, కుమారుడు విజయ్‌సింహ నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఉరవకొండ అర్బన్, రూరల్ సీఐలు నరేష్, ప్రవీణ్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

తొలి రోజు ఒకే నామినేషన్ దాఖలు

రాయదుర్గం: రాయదుర్గం ఆర్వో కార్యాలయంలో గురువారం నామినేషన్ల స్వీకరణను ప్రారంభించారు. గురువారం తొలి రోజు ఒకే నామినేషన్ దాఖలయ్యింది. కార్యాలయం చుట్టూ వంద మీటర్ల దూరంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసి, పటిష్ట పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. అభ్యర్థి, అతని వెనుక నలుగురిని మాత్రమే అనుమతించారు. తొలి రోజు కాంగ్రెస్ పార్టీ తరఫున వడ్డే చిన్నప్పయ్య నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్టు ఆర్వో కరుణకుమారి తెలిపారు. ఇదిలా ఉండగా బారికేడ్ల వద్ద టీడీపీ జెండా ఉంచినా, అధికారులు పట్టించుకోవడం చర్చనీయాంశమైంది.

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో మొదటి రోజు గురువారం ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికల ఆర్ఓ కార్యాలయంలో శెట్టూరు మండలం చిన్నంపల్లికి చెందిన శ్రీరంగరాజుల గోపీనాథ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడు. డీఎస్పీ బి.శ్రీనివాసులు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

సువార్త పండుగల పోస్టర్ల విడుదల

కంబదూరు: మండలంలోని అండేపల్లిలోని ఆమెన్ హల్లెలూయ చర్చిలో ఈనెల 25,26,27,28వ తేదీల్లో జరగనున్న యేసుక్రీస్తు సువార్త పండుగలను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా నాయకులు జోషఫ్ కిషోర్, రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం పోస్టర్లు విడుదల చేశారు. మండల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు ప్రభుదాసు, పాస్టర్లు ఆనంద్, గోవింద్, ఓబద్యా, ప్రభాకర్ రావు, ఎజ్రా, గోపి, డేవిడ్, భూషణం, గిద్యోన్, రమేష్ పాల్గొన్నారు.

ఉపాధి లక్ష్యం పూర్తి చేయాలి

కూడేరు: ఉపాధి పథకం కింద మండలానికి ఇచ్చిన లక్ష్యం పూర్తి చేయాలని ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా సిబ్బందికి ఆదేశించారు. గురువారం ఆయన తన చాంబర్‌లో మండల ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. జాబ్ కార్డు కల్గిన కూలీలందరికీ పనులు కల్పించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ తులసీ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడు కణేకల్లుకు చంద్రబాబు రాక

కణేకల్లు: మాజీ సీఎం చంద్రబాబు శుక్రవారం ఎన్నికల ప్రచారం కోసం కణేకల్లుకు రానున్నారు. సాయంత్రం 4 గంటలకు కణేకల్లు క్రాస్‌లో ఏర్పాటు చేసి హెలిప్యాడ్ వద్దకు చేరుకొని ఆ తర్వాత అక్కడి నుంచి బస్సులో కణేకల్లుకు చేరుకోనున్నారు. 4.30 గంటలకు బస్టాండ్‌లో జరగనున్న సభలో పాల్గొనున్నారు.

బొమ్మనహాళ్‌లో చిరుజల్లులు

బొమ్మనహాళ్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం ఈదురు గాలులు వీచాయి. చిరుజల్లులు పడ్డాయి. ఉంతకల్లు క్రాస్ సమీపంలోని బళ్లారి–కళ్యాణదుర్గం రహదారిపై వేపచెట్టు నేలకొరిగింది. రోడ్డుపై చెట్టు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

టోర్నీ విజేత బెస్తరపల్లి

కుందుర్పి: కెంచంపల్లిలో రూరల్ క్రికెట్ టోర్నీలో కెంచంపల్లి జట్టు విజేతగా నిలిచింది. గురు వారం కెంచంపల్లి, బెస్తరపల్లి జట్లు తలపడ్డాయి. నిర్ణీత 12 ఓవర్లలో బెస్తరపల్లి జట్టు 115 పరుగులు చేసింది. కెంచంపల్లి జట్టు 9 ఓవర్లలో 55 పరుగులకే ఆల్‌అవుట్ అయ్యింది. విన్నర్ జట్టుకు రూ.10 వేలు, రన్నర్స్ జట్టుకు రూ.5 వేలు సర్పంచ్ గంగాధర అందించారు.